# అప్రాప్తమనోహారి

"అబ్బబ్బ లోకులెంత కృతఘ్నులు!" అనుకున్నాడు నారాయణ. తానేమో బంగారు కొండ త్రవ్వి లోకుల తలపైకెత్తేసినట్టు, చేసిన మేలుకు కించిత్తు కృతజ్ఞతనైనా చూపక పోవటం అటుంచగా వాళ్లు తనను అధః పాతాళంలోనికి తోసేసినట్టు భావించుకుని, లోకులపైన కారాలు, మిరియాలు నూరసాగాడు నారాయణ.

ఈ అమూల్యమైన అభిప్రాయం నారాయణకు ఆదినుంచీ లేదు. ఈమధ్యనే కలిగింది. తన భార్య చనిపోయినప్పుడు ఇరుగు పొరుగు పెద్దమనుషులు, దూరపు బంధువులు, వీధంటవెళ్లే పరిచితులూ వీళ్లందరూ తల మట్టూ ఊగి మానవ జీవితం యొక్క అస్థిరత్వాన్ని గురించీ, ఒక్క నారాయణ భార్యేగాక, ఈ ప్రపంచంలోని ప్రతి ప్రాణీ ఎప్పుడో ఒకప్పుడు చనిపోవలసిందననే సత్యాన్ని గురించి, ఎవరికి తోచిన మాటలువారు చెప్పి ఓదార్చేసి వెళ్ళినప్పుడు "ఆహా! లోకులెంత దయాళువులు" అనుకున్నాడు నారాయణ. అలా అనుకుని ఇంటికివచ్చిన ప్రతివ్యక్తీ తనకు ఆత్మీయుడని భావించి, పెళ్ళిచూపులకై తను మొదటిసారి అత్తగారింటికి వెళ్ళినప్పుడు జానకి తనపై పాడిగా ఏలా రాళ్ళు కరిగి నీళ్లై ప్రవహించాయో, ఆమె రాకతో వెయ్యి జ్యోతులు వెలిగించినట్టు తన ఇల్లెలా దేదీప్యమానమైపోయిందో, తానేదో మాటపట్టింపు మీద ఆమెపై అలిగి మాట్లాడకపోయినప్పుడు ఆమె కార్చిన కన్నీటి యొక్క ఘన పరిమాణమెంతో, తను [illegible] అరుగుపై కూచుని వున్నప్పుడు ఆమె వంటగదిలోనుంచి 'ఏమండీ' అని పిలిచే పిలుపులో ఎంత మాధుర్యం దాగివుండేదో ఈవిషయాలన్నింటినీ కర్ణపేయంగా ఉపన్యసించేవాడు నారాయణ. ఎదుటిమనిషి మనోరంజకమైన ఈ ప్రణయ వృత్తాంతాల్ని వింటూ, ఇటీవల ఆ ఇంట్లో ఒక దుర్ఘటన జరిగిందన్న విషయాన్నే విస్మరించి "ఆహా, ఓహో, అరరే" అంటూ ఏదో తన్మయానంలో తేలమునకలైపోయి తర్వాత తెప్పరిల్లుకుని "అటువంటి ఇల్లాలికే చావు తప్పలేదే నారాయణా! ఇక మనమంతా ఎంతక్కి" అని తనకు తెలిసిన వేదాంతాన్ని ఏకరువుపెట్టి, అతనిదగ్గర సెలవుతీసుకొని వెళ్ళిపోయేవారు.

నారాయణ కథల్ని కల్పించి చెప్పడంలో ఎంతటి సమర్థుడైతేనేమి, ఆ వేయీ కళ్యాణాత్మకమైన విష్ణుకథలు కావుగదా, వినంగా వినంగా క్రొత్తలు కావడానికి! వినివినీ వినుగెత్తి పోవటంవల్ల చాలామంది నారాయణ ఇంటికి రావడానికి సాహసించలేకపోయారు. ఒక వేళ ఎవడో ఒక మిత్రుడు, అతనికి వీధిలో హఠాత్తుగా ఎదురైనా "ఉండు నారాయణా! కొంచెం అర్జెంటు పనివుంది. సాయంత్రం వచ్చి మాట్లాడుతానులే" అని చరచరా వెళ్ళిపోయేవాడు.

పరిచితులందరూ, నారాయణనీలా తప్పించుకు తిరగడంలో మరొక అంతర్యం కూడా లేకపోలేదు. బ్రతికి వున్నాళ్లూ అతను భార్యను చెప్పరాని చిత్రహింసలకు గురిచేశాడు. ఈ కారణం వల్లనే ఆమె చనిపోయినప్పుడు దగ్గరి బంధువులెవరుగానీ నారాయణ ముఖాన్ని చూడ్డానికి మనస్కరించక జానకమ్మ అంత్యక్రియలకు కూడా [illegible] హాజరు కాలేదు. వాళ్లు [illegible] ఏమిటి, నిజం చెప్పాలంటే భార్య చనిపోయినందుకుకూడా నారాయణ చింతించలేదు. జానకమ్మ మొదటినుంచీ దుర్బలమైన మనిషి. తనాశించినంత సౌఖ్యం ఆమెవల్ల కలగకపోయినందువల్ల నారాయణ ఆగ్రహోదగ్రుడై ఆమె కంటపడితేనే మండిపడేవాడు.

సంవత్సరానికి రెండుమూడుసార్లు సినిమా చూడ్డం నారాయణకో వాడుక. అరణాలు ఖర్చుచేసి సినిమాహాల్లో ప్రవేశించే నారాయణ అనిమిష నయనాలతో తెరపైని బొమ్మల్ని తిలకించేవాడు. ఒక్క క్షణంపాటు కళ్లు అరమూతలు పడినా తనిచ్చిన అరణాల్లో కొంత వ్యర్థమైపోగలదని నారాయణ గాఢంగా విశ్వసించేవాడు. గ్రహచార వశాత్తు అదేదైనా హైక్లాసు పిక్చరై అందులో తనకు కావలసిన పచ్చి శృంగారము అసభ్యమైన హాస్యమూ లేకపోతే డైరెక్టరునీ నటీనటుల్ని కసిదీరా తిట్టుకుంటూ ఇంటికి వచ్చేవాడు. ఐతే సినిమాలనుగురించి నారాయణ ఉద్దేశ్యాలు ఏలాటివైనప్పటికీ అందువల్ల ప్రొడ్యూసర్లకుగానీ, థియేటర్ యజమానులకుగానీ వీసమంత నష్టమైనా వాటిల్లలేదు. కానీ, అతను సినిమావలే భార్యనుకూడా ఒక వినోద సాధనంగా పరిగణించినందువల్ల మాత్రం, ఆమె భూలోకంలోనే నరక యాతన అనుభవించింది.

అంతగా భార్యను సుఖపెట్టిన నారాయణ, ఆమె చనిపోగానే ప్లేటు మార్చేసి తానామెను పువ్వుల్లోవుంచి పూజించినట్టు లేనిపోని అభూతకల్పనలన్నింటినీ ఏకధాటిగా ఏకరువుపెడ్తే అతనిని గురించి తెలిసినవారు ఎంతకాలమని ఓపిగ్గా వినగలరు? ఒక్కొక్కరే తనఇంటికి రావడం బొత్తిగా చాలించుకునేసరికి నారాయణకు పిచ్చిపట్టినట్టయింది.

ఒకనాడు నారాయణకు అన్నం వడ్డిస్తూ అతని విధవ అప్పచెల్లెలు "ఏంరా బాబూ! నిన్ను చూస్తుంటే నా కడుపు తరుక్కుపోతున్నది. నువ్వేం ముసలివాడివా, ముతకవాడివా? ఎక్కడో ఒక సమ్మంధం చూచి ఆ కార్యం కాస్తా అయిందనిపించుకో. నా కట్టె ఏం శాశ్వతం? రేపో, మాపో నేను మట్టిలో కలిసిపోతే నీకు గంజి కాచిపోసేవాళ్లెవరు?" అన్నది. నారాయణ తల పైకెత్తి "ఏమిటే, ఏమిటే!" అన్నాడు. ఆమె "పెండ్లిరా, పెండ్లి" అన్నది. "పెండ్లా, పెండ్లా" అంటూ నారాయణ అంతటి తీయని ఊహ తన తలలో పుట్టకపోయినందుకు తన్ను తానే నిందించుకొని సరైన సమయంలో ఈ హితబోధ చేసినందుకు తన అప్పచెల్లెల్ని లోలోపలనే అభినందించుకున్నాడు.

ఆరాత్రి నిద్రలో నారాయణ ఒక కల గన్నాడు. అది కొండవీటి చెంతాడులా సుదీర్ఘమైన కల. ఆ కలలో నారాయణకు ఒక అమ్మాయితో పెండ్లి జరిగింది. ఆ పెండ్లి శకుంతలా దుష్యంతులు చేసుకొన్న

గాంధర్వ వివాహం నాటిది నారాయణ నందనంవంటి సుందరోద్యానవసీమలో పచారు చేస్తుండగా, అతనికొక అమ్మల మిన్న ప్రత్యక్షమైంది. "శివుడవో, మాధవుడవో, కమలాభవుడవో, నిన్నెవరని నిర్ణయించేదిరా?" అన్న త్యాగయ్యగారి ధర్మసందేహంలా, ఆమె దాపునవున్న సరోవరంలోనుంచీ పైకి తేలిన నాగకన్యో, దివినుంచీ భువికి జారిన నిర్జరాంగనో, లేక సామాన్య మానవవనితో నిర్ణయించుకోలేక నారాయణ పొందిన ఆరాటం వుందే, అది వర్ణనాతీతం! వనిత తనంతదా వలచి వచ్చినప్పుడు పలకరించకనైనా పోవడం అనాగరికంగా వుంటుందనుకొని నారాయణ ఆమెతో ఏదో మాట్లాడబోయి, ఉద్వేగంవల్ల నోట మాటరాక ఒక చిరునవ్వు మాత్రం విసరగల్గాడు. ఆగంతకురాలు ఆ చిరునవ్వుతో చిత్తైపోయి, సిగ్గుపడి ఆసిగ్గే తన సింగారాన్ని ద్విగుణీకృతం చేయగా తటాలున తలకిందికి వంచుకున్నది. సరిగ్గా ఆ సమయానికి పొదరింట్ల చాటున్నుంచీ ఇద్దరు లేజవరాండ్రు ఈవలికి వచ్చి ఆమె చేతికొక పుష్పహారమిచ్చారు. మరుక్షణంలో ఆ హారం నారాయణ మెళ్లో పడింది. తర్వాత నూత్న దంపతుల్ని ఒక మందారవృక్షంక్రింద చలువరాతితిన్నెపై కూర్చుండబెట్టి ఆ నవయౌవనవతులు పెండ్లి పాటలు పాడారు.

"ఎంత చక్కనివాడో చూడమ్మా!
మా రాకుమారుడు
కంతునే మరపించునే కొమ్మా!
ఇతని రూపము జూచినారే
విరహ వేదన జెందినారే
దివిజభామినులు ఎందరో, ఈ
మోహనాంగుని వలచినారే"

అని ఒక చక్కనిచుక్క మరో పుత్తడిబొమ్మకు చెబుతుండగా నారాయణ తను కోసలరాజ్యాధిపతో, కళింగ భూమీశుడో, ఉత్కళ నరపాలుడో తెలియక తికమకపడ్డాడు.

ఈలా ఏ దేశానికి తను రాజో, లేక ఏ సామ్రాజ్యానికి సామ్రాట్టో తెలుసుకోలేక నారాయణ డైలమాలో అవస్థపడుతుండగా, అతనికి నిద్రాభంగం కలిగింది. లేచి చూచేసరికి శర్మ తనను తట్టి లేపుతున్నాడు.

"అక్కయ్యా! త్వరగా టిఫిన్ కానీయ్" అని రమణమ్మకు పని పురమాయించి నారాయణ తన బాల్య స్నేహితుడితో "ఏంరా, ఆరు నెల్లకు ముందు మాయమైపోయినవాడివి ఈరోజు ఎక్కణ్ణుంచీ ఊడిపడ్డావ్" అన్నాడు

శర్మ నారాయణ ప్రశ్నకు జవాబు చెప్పకుండా "పాపం. నీభార్య పోయిందటగా" అన్నాడు. "అవున్రా. చనిపోయింది" అని నారాయణ రెండు క్షణాలపాటు విచారాన్ని అభినయించి తర్వాత "మళ్ళీ పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను" అన్నాడు

శర్మ ఒక వెకిలినవ్వు నవ్వి "సంసారసాగరంలోబడి మునగానాం, తేలాణాం అంటూ అఘోరించాలంటా [illegible]ట్రా ఇంకా? నీకిప్పుడు ముప్పై అయిదేళ్ళు ఇక పదేళ్లలో ముసలాడివైపోతావ్. నా మాట విని పెళ్ళి మాట కట్టిపెట్టు తిరుప



"ఎక్కడయ్యా పెళ్ళిచూపులు! తెల్లవారి తొమ్మిదిగంటల కనగా వచ్చాం......ఆ మనిషికి ఇంత ఘోషా ఐతే నేను భరించలేనబ్బా!"

# అప్రాప్త మనోహరి ★

తిలో వేంకటేశ్వరుడున్నాడు. భద్రాచలంలో శ్రీరాముడున్నాడు. మైసూరులో దసరాకు వేడుకలు జరుగుతాయట. ఎక్కడో, హైదరాబాదుదగ్గర అజంతా, ఎల్లోరా గుహలున్నాయట. ఒకసారి హాయిగా దేశమంతా చుట్టివద్దాంరా” అన్నాడు.

నారాయణకు చెప్పరానంత కోపం వచ్చింది. తను శుభమా అని పెళ్ళిచేసుకోబోతుండగా, అది మానేసి బైరాగి వాడిలా దేశాలవెంట తిరిగి వద్దాం రారా అని పిలిచే శర్మను ఏంచేస్తే తీరుతుందో నారాయణకు తోచలేదు. ఈలాటి అవివేకికి తను టిఫిన్ తయారు చేయమని చెప్పినందుకు అతడు లోలోపల ఎంతో కించపడ్డాడు. శర్మ మాత్రం తర్వాత ఏమీ మాట్లాడకుండా మానందాల్చి రవణమ్మ తెచ్చిఇచ్చిన పెసరట్లుతిని, ఒక గ్లాసెడు కాఫీ తాగి “ఏమో. నేను చెప్పవలసింది చెప్పాను. తర్వాత నీ ఇష్టం.” అంటూ వెళ్ళిపోయాడు.

“ఓరీ శర్మా ! నువ్వెంత మూర్ఖుడిరా ?” అనుకొన్నాడు నారాయణ. ఇంటికి వచ్చిన వాడిని ఆప్యాయంగా పలకరించి కమ్మని పెసరట్లు సమర్పించినందుకైనా వీడు ;లక్షణంగా పెళ్లిచేసుకోరా బాబూ అనరాదా అని నారాయణ ఆ రోజంతా తనకు కనపడిన ప్రతివాడితోనూ శర్మఎంతటి అవివేకో, ఎంతటి అప్రయోజకుడో ఉదాహరణలతో సహా వివరించి చెప్పాడు.

ఐతే ఒక శర్మేకాదు, తనతో ఏమాత్రం స్వల్పపరిచయమున్న వాడైన ప్రతివాడూ తన రెండో వివాహానికి సుముఖత చూపనందున, నారాయణకులోకులందరూ కృతఘ్నుల్లా కనిపించారు! చేబదుళ్లు లేదనకుండా ఇస్తున్నా, ఇంటి కడప త్రొక్కినవాడికి ఒకపూట భోజనంతోనో, ఒక వేళ టిఫీనుతోనో కడుపు నిండించి పంపుతున్నా ఎవడుగానీ, తన వివాహప్రస్తావన వస్తే మూతిముడుచుకుంటాడేమి? తనుబాగుపడాలంటే వీళ్లుకండ్లల్లో నిప్పులు పోసుకుంటారెందుకు ? అని వితర్కించుకొని, నారాయణ లోకులందరూ ఎవడికివాడే బాగుపడాలని చూస్తాడనీ, ఎదుటివాడు పచ్చగా వుంటే వాళ్లల్లో ఎవడుగానీ చూచి సహించలేడనీ, వాళ్లకెంత మేలుచేసినా బూడిదలోపోసిన పన్నీరులా వ్యర్థమేనని ఒక నిర్ణయానికి వచ్చేశాడు.

ఇలా లోకులపైన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని రూపొందించుకొన్న తర్వాత నారాయణకు పరమానందంతో పరిచయం కలిగింది. పరమానందం ఆ ప్రాంతానికి పెళ్లిళ్ల పేరయ్య. పెళ్లిచేసుకోవడానికి వరుడు, వధువు సమ్మతిస్తే చాలుననీ, మిగతా లోకులయొక్క అభిప్రాయాలని పరిగణించడం బొత్తిగా అనవసరమనీ, తేల్చి చెప్పిన పరమానందం నారాయణకళ్లకు బొగ్గుల్లో వజ్రంలా కనిపించాడు. అంతటి రహస్యాన్ని బయట పెట్టడంతో ఊరుకోక పరమానందం పల్లిపీడులో ఒక అమ్మాయి వున్నట్టు, ఆమె తండ్రి ఒకవరుణ్ణి చూచి పెట్టమని తనను వేపుకతింటున్నట్టూ చెప్పి, పెద్దలు శుభస్య శీఘ్రమ్మన్నారు గనుక నారాయణను పెళ్లి చూపులకోసం బయల్దేరమన్నాడు.

* * *

గలగలాపారుతున్న ఏటినీటిలో ముఖం శుభ్రంగా కడుక్కొని, కొత్తగా కొన్న దువ్వెనతో క్రాపునున్నగా దువ్వుకొని, ఊరిముందరరావిచెట్టుక్రింద విఘ్నేశ్వరునికి వచ్చిన పని రైట్టయితే రాబోయే వినాయక చవితికి నూరు ఉండ్రాళ్లు ఇచ్చేటట్టువాగ్దానంచేసి పరమానంద భరితుడై పరమానందంతో పల్లిపీడు చేరుకున్నాడు. ఇంటి ముందర వరాండాలో కూచొని భట్టి విక్రమాదిత్యుని కథలు చదువుకుంటున్న అయినాపురంవారి అమ్మాయి సుజాత మొట్టమొదట నారాయణను చూచి “అమ్మా అమ్మా ! కృష్ణవేణికి పెత్తనం వస్తున్నారే” అని ఇంట్లోకి కేక వేసి, పొరుగింటి పద్మాక్షిని, మిద్దింటి కమలనీ వెంట బెట్టుకొని సందువీధినిబడి నాలుగడుల్లో వెంకటప్పయ్యగారి ఇల్లు చేరుకొని పెరట్లో మల్లె పందిరికింద జామిపండుతింటూ కూచున్న కృష్ణవేణితో “వస్తున్నార్ వస్తున్నార్ వస్తున్నార్ కృష్ణవేణి” అనిరాగం తీసింది, తనతమ్ముడు పాడే “వస్తున్నాయ్, వస్తున్నాయ్ జగన్నాథ రథ చక్రాల్” అనే పాటను అనుకరిస్తూ.

నారాయణ అనే వరునితో సహా తాను నాలుగైదురోజుల్లో రానున్నట్టు పరమానందంముందే జాబువ్రాసివుండడంవల్ల ఎవరువస్తున్నారో, ఎందుకు వస్తున్నారో కృష్ణవేణికి తెలుసు. నారాయణ రెండో పెళ్ళివాడనీ, అతని అంపపు కోతకు తట్టుకోలేక మొదటిభార్య నూరేండ్లనిండు బ్రతుకు మధ్యలో మట్టిపాలయిందనీ ఆమెకెవరో చెప్పారు. అందుమీదట ఆమె తల్లితో తనకిప్పుడే పెండ్లీ, గిండ్లీ ఏమీ వద్దని చెప్పింది. కానీ ఇంట్లో ఆమె మాట చెల్లలేదు. అందుచేత “కానీండీ మీరేం చేస్తారో నేను చూస్తాగా!” అన్నట్టు ఆమె ఎవరితోనూ మాట్లాడకుండా, సరిగ్గా వేళకు తినకుండా ఒకవిధమైన సత్యాగ్రహాన్ని కొనసాగిస్తోంది.

చెలికత్తెలు కృష్ణవేణితో పరాచికాలెలా ప్రారంభించడమా అని ఆలోచిస్తుండగా ఇంట్లోనుంచీ ఒక అబ్బాయి పరుగెత్తు

ఆ రోజు రైలు ఆరుగంటలు లేటుగా వెళ్తోంది. బండిలో ఒకడు మరియొకనితో, రైల్వే టైంటేబుల్ని చూపిస్తూ : ఈ టైంటేబిల్ ఉపయోగమేమిటండి?

మరియొకరు : బళ్లు ఎంత లేటుగా వెళ్తున్నాయో తెల్సుకోవడానికి.

సి. ఆర్. లక్ష్మి, నంద్యాల.

అమృతమువంటి

## అనంగప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజస్సుకు. ఉత్తమమైనది. ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును. బలహీనతచెందిన నరములకు శక్తినిచ్చి. పటుత్వమును చేకూర్చును. సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి. 30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 5.

మదన మంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

బెజవాడ-శ్రీనివాస మెడికల్‌స్టోర్సు-పార్కురోడ్డు

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడు

వెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడు

ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి

## నపుంసక తైలం

అంగనరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును భవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/- లు. వి. పి. రూ 1-4-0

కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది.


డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్, పులకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు-డక్కన్

కుంటూ తెచ్చి వాళ్ళు వచ్చే కారం డోయ్" అంటూ చప్పట్లు చరిచాడు. "మనిషి ఎలా వున్నాడో చూచి వస్తానమ్మా" అని కమల ఇంట్లోకి పోబోయింది. పద్మాక్షి ఆమె చేతిని పట్టుకొని బలవంతంగా క్రిందకూచోబెడ్తూ "ఓసి నీ ఇల్లు బంగారం గానూ! కలకాలం ఆయనగారితో కాపురం చేయబోయే వాళ్ళకే లేని తొందర నీ కెందుకే? అదీగాక మొట్టమొదట నువ్వు ప్రత్యక్షమైతే, ఆయన కొంపదీసి నిన్నే పెళ్ళికూతురనుకుంటే, తర్వాత కృష్ణవేణి గతేమిటి?" అన్నది. "ఔను నిజం, ఔను నిజం, నీవన్నది నిజం, నిజం" అని సుజాత పద్మాక్షి పలుకుల్లో వాస్తవమున్నట్టు ఒప్పుకోగా, కమల "ఇంతకీ ఆయన ఎలావున్నాడో గదబ్బా" అని ఒక అమాంతమైన సందేహాన్ని వెలిబుచ్చింది. సుజాత "నువ్వు తోలుబొమ్మలాటలో జుట్టు పోలిగాణ్ణి చూళ్లేదటే" అన్నది సీరియస్ గా. ఆమె అలా అనగానే కమల తనకేదో పెద్ద రహస్యం తెలిసిపోయినట్టు "ఐతే కృష్ణవేణక్క బంగారక్కగా మారబోతుందన్నమాట!" అని పక్కున నవ్వేసింది!

అంతవరకూ వాళ్ళమాటల్తో తన కేమీ సంబంధం లేనట్టు పరధ్యానం నటిస్తూ కూచునివుండిన కృష్ణవేణి, ఇక ఊరుకోలేక కమల చెవులు మెలిబెడ్తూ "ఏమన్నావ్, ఏమన్నావ్" అన్నది తన ఉక్రోషాన్నంతా వెళ్ళగక్కుతూ. సుజాత కృష్ణవేణి చేతుల్ని గట్టిగా పట్టుకొని కమల దూరంగా పారిపోవడానికి వీలుకలగజేసి పద్మాక్షితో "ఐనా కాలం బొత్తిగా చెడిపోయిందమ్మా! ఉన్నమాట చెబితేనే ఉలుకైతే ఇంక ఏ నీళ్లులేని బావిలో దూకేది!" అని నిట్టూర్చి, పైట చెరుగులో ముఖాన్ని దాచుకొని ముసిముసినవ్వులు నవ్వుకొంది. తనకన్నా పెద్దదైన సుజాతను ఏమనడానికి పాలుబోనందువల్ల కృష్ణవేణి కోపమంతా దుఃఖంగా మారింది. గద్గదమైన కంఠంతో ఆమె "నా బ్రతుకంటే అందరికీ ఎగతాళై పోయింది. నేను బంగారక్కనైతే ఔతానులే. మీరు ఇంద్రాణులు కాబోవడం కూడా నేను చూస్తాగా" అని వెక్కి వెక్కి ఏడుస్తూ "మిమ్మల్ని ఇక్కడికెవరు రమ్మన్నారు? ఎందుకొచ్చారు? పొండి" అన్నది.

"ఎంత వెరజాణవే తల్లీ! ఏడిస్తే మేమందరమూ వెళ్లిపోతామనుకుంటున్నావా? నువ్వు ఏడవడమే కాదు. కావలిస్తే మమ్మల్ని తిట్టు, కొట్టు. ఏమైనా చెయ్. మేమిక్కడనుంచీ కదలం" అని సుజాత కృష్ణవేణిదగ్గర కూచుని కొప్పులో ఇరుక్కునివున్న కుటిలకుంతలరాశిని విప్పి పద్మాక్షి తెచ్చియిచ్చిన దువ్వెనతో దువ్వుతూ "ఓసి వెర్రిబాగుల్దానా! ఇంట్లో ఒక అమ్మాయి వున్నదంటే ఎందరో వస్తారు పెళ్ళిచూపులకని. వస్తే వస్తారు, మనదేం పోయింది! అమ్మకు నాన్నకు మనపైన ఎంత అధికారముంటేనేమి, అది ఈ పెళ్ళిళ్ళ విషయంలోమాత్రం చెల్లుబడి కాదు. చెల్లుబడి అయ్యేకాలం పోయేది. వాళ్లేమనుకుంటున్నారో మరి!" అని అనునయించింది.

హాల్లో నారాయణ పరమానందంతో రాజకీయాల్ని గురించీ, సినిమాలని గురించీ తన ప్రత్యేకాభిప్రాయాల్ని ఇంట్లో వాళ్ళందరూ వినేటట్టు చెబుతూ అప్పుడప్పుడూ దొంగచూపుల్తో ఇంటని గాలించేశాడు. తాను జీవితంలో మొట్టమొదటిసారిగా కొన్న సిగరెట్ పాకెట్ చేతిలో వుంచుకొని, ఇంటిలోపలినుంచిగానీ బయటినుంచిగానీ ఎవరైనా అక్కడికొచ్చినప్పుడు సవిలాసంగా సిగరెట్ ముట్టించి పొగను



# ★ అప్రాప్త మనోహరి ★

ఒక్కొక్కసారి ఒక్కొక్క వైపుకు ఊరుతూ కృష్ణవేణి తమ్ముణ్ణి రెండుమూడుసార్లు దగ్గరికి పిలిచి "మీ ఊళ్లో ప్లేయర్స్ సిగరెట్లు దొరుకుతాయా!" అని అడిగాడు. ఆ అబ్బాయి "మా ఊళ్లో చాలామంది తాజ్మహాల్ బీడీలు తాగుతారు. కొందరు ముసలాళ్లైతే లంగరు పొగచుట్టలు తాగుతారు. అవి కావాలంటే తెచ్చి ఇస్తాన"నగా నారాయణ పల్లెటూళ్ళ అజ్ఞానానికీ అనాగరికతకూ నిలయాలనీ, వాటిని ఉద్ధరించాలనే ఆశయం తనవంటి వాళ్ళకు వున్నప్పటికీ అదెందువల్లనో నెరవేరడం లేదనీ ఒక వేడి నిట్టూర్పు విడిచాడు.

అప్పటికి మధ్యాహ్నం పన్నెండు గంట అయింది. వంటింట్లోనుంచీ తాళింపు వాసనలు బయలుదేరి నారాయణ నాసికా పుటాలను గిలిగింతలు పెడుతున్నాయ్. అతనికి ఆకలైనమాట కూడా నిజం! ఐతే ఆకలికన్నా మరొక తీవ్రవేదన అతణ్ణి బాధించసాగింది. అందువల్ల అతడు లేచి కొంతసేపు అటూ ఇటూ పచారుచేసి "ఒక్కమాట చెప్పాలి పరమానందం! నాతో రా" అని అతణ్ణి వెంటబెట్టుకొని ముందు ఎండలో ఊరుదాటి ఒక నిర్జనమైన ప్రదేశాన్ని చేరుకొని "ఇక్కడికి మన మెందుకు వచ్చామో నీకు తెలుసా పరమానందం?" అని ప్రశ్నించాడు. పరమానందం "పెళ్లి చూపులకు" అన్నాడు, ఇంచుక విస్మయంతో. "ఎక్కడయ్యా పెళ్లిచూపులు! తెల్లవారి తొమ్మిది గంటలకనగా వచ్చాం. ఇంతవరకూ పెళ్లి కుమార్తె ఇంట్లో వున్నదీ లేనిదీ తెలియదు. ఆ మనిషికి ఇంత ఘోషా ఐతే నేను భరించలేనబ్బా!" అని నారాయణ తన పరితాపాన్ని వెళ్లగ్రక్కాడు. వచ్చిన కోపాన్ని అణచుకొని పరమానందం నవ్వి "బలేవాడివి నారాయణా! ఆత్రగానికి అన్నం ఆకులో పెడుదువుగానీ నాకు నేలపైనే పెట్టమన్నాడట, ముందటి కెవడో నీలాటి నిదానస్తుడు! నువ్వు వచ్చి రాకముందే ఆ అమ్మాయి సింగారించుకొని నీ ముందరికి రావడానికి అదేమైనా భోగంవాళ్ల కొంపనుకొన్నావా? రావయ్యా రా! ఈరహస్యం చెప్పడానికా ఎండలో ఇంతదూరం నడిపించింది" అని, నారాయణ ఏమో చెప్పబోతున్నా వినిపించుకోకుండా ఊళ్లోకి దారితీశాడు.


ఇల్లు చేరుకొని అతిథు లిద్దరూ భోజనాలకు కూచున్నారు. కృష్ణవేణి తల్లి అన్నం వడ్డించి కూరవేసి లోపలికి వెళ్లింది. నారాయణ నెయ్యికోసమో, మరి దేనికోసమో ఎదురు చూచి చూచీ ఆశ నిరాశ చేసుకొని భోంచేయడానికి ఉపక్రమించాడు. అతడు రెండు ముద్దలు నోట్లో వేసుకొని మూడో కబళాన్ని ఎత్తుకోబోతుండగా తలుపువద్ద ఒక మెరుపు మెరిసినట్టయింది. సంభ్రమంతో ఆవైపుకు చూపు మళ్లించాడు నారాయణ!

ఈ విశాల ప్రపంచంలో ఎందరో అందగత్తెల్ని చూచిన నారాయణ, వాళ్లందరూ ఈ పెళ్లికూతురు ముందు బలాదూర్ అనుకున్నాడు. ఆమె కారుమబ్బుల్లో తటాలున పుట్టి, నిటారుగ పైకి ప్రాకి, హఠాత్తుగా మాయమయ్యే విద్యుల్లతలా దగ్గరికి వచ్చి నేయి అభిఘరించి లోపలికి వెళ్లిపోయింది. ఆమె రాకపోకలు నారాయణకు స్వప్న ప్రపంచంలో జరిగిన మహాద్భుత సంఘటనల్లా గోచరించాయ్. అతడు తింటున్న అన్నాన్నేగాక ప్రపంచంలో తను ఉంటున్న విషయం కూడా మరచిపోయి రెండు మూడు క్షణాలపాటు ఆమె వెళ్లిన వైపే చూస్తూ వుండిపోయాడు.

ఉన్నట్టుండి తామొక నిర్ణయానికి రావడానికి వీల్లేదనీ, అందరితో సంప్రదించి వారం రోజుల్లో ఉత్తరం వ్రాస్తాననీ చెప్పి కృష్ణవేణి తండ్రి పరమానందాన్నీ నారాయణనీ బస్సెక్కించాడు. శరవేగంతో పోతున్న బస్సులో కూచొని నారాయణ అంతకంటే వేగంగా గాలిమేడలు కట్టసాగాడు. పక్షం ప్రయాణమైపోయిన తర్వాత పరమానందం "ఏం నారాయణా! తీవ్రంగా ఆలోచిస్తున్నావ్" అన్నాడు. "ఏమీ లేదు పరమానందం! పెద్దవాళ్ళు ఉండి ఉండీ ఒక్కొక్క మాట చెబుతుంటారు. వాళ్ళు చెప్పేటప్పుడు మనం వినీ వినకుండా వెళ్లిపోతుంటాం. వాళ్ల మాటల్లో ఎంత సత్యముందో తెలుసుకోలేని అవివేకులం మనం" అన్నాడు నారాయణ. ఈ ఉపోద్ఘాత మెందుకో తెలియక పరమానందం "ఇంతకూ అసలు సంగతేమిటయ్యా?" అన్నాడు. నారాయణ తన తండ్రి తెల్లవారుఝామున వచ్చేకలతప్పక నిజమౌందనే వాడనీ, అప్పుడతని మాటల్లో తనకు నమ్మకముండేది కాదనీ, ఈనాటికి తనకు తన తండ్రిమాట ఎంత వాస్తవమైందో తెలిసిందనీచెప్పి, తన స్వప్నవృత్తాంతాన్ని వివరించి "ఆహా, ఎంత ఆశ్చర్యం పరమానందం! ఆ కలలో కనపడిన అమ్మాయే ఇక్కడ కనపడ గలదని నేను కలలోకూడా అనుకోలేదు సుమా!" అంటూ ముగించాడు.

సినిమాల్లో నాయికా నాయకుల విరహవేదనలో విపథఘట్టాల్ని చూచి సంతపించిన నారాయణ ఆ అవస్థలన్నిటినీ తనకు ఆరోపించుకొని ఆ వారంరోజులు చాలా బాధపడి, ఎనిమిదోరోజు తెల్లవారేసరికి పరమానందం ఇంటికి వెళ్లాడు. పరమానందంభార్య "ఆయన ఊళ్లో లేరండీ" అన్నది. నారాయణ "ఎక్కడికి వెళ్ళాడ"ని ప్రశ్నించాడు. ఆమె "పొరిగింటి రామనాథాన్ని పిలుచుకొని దలిపీడుకు వెళ్లారు" అన్నది. నారాయణ నిర్ఘాంతపోయి "పొరుగింటి రామనాథాన్నెందుకు పిలుచుకపోయాడు?" అని అడిగాడు. "పెళ్లిచూపులకోసం పిలుచుకపోయారండీ" అన్నదామె నెమ్మదిగా!

నారాయణతలపైన పిడుగు పడ్డట్లయింది. ఈ ఘోరవార్త విన్న తర్వాత తనకే క్షణాన్నైనా జీవితంపైన విరక్తి పుట్టిపోవడానికి బోలెడంత అవకాశముందనీ, తనదురదృష్టం కొద్దీ ఆ విరక్తి కాస్తా పుట్టుకొచ్చినప్పుడే ఎదురుగుండా కారో, బస్సో వస్తే దానికింద పడి తనకుతానే తన నిండుప్రాణాల్ని తుదముట్టించుకునే దురవస్థ ఏర్పడవచ్చుననీ, ఆలోచించి నారాయణ రోడ్డునబడి ఇంటికి వెళ్లకుండా దగ్గరున్న పార్కులోకి వెళ్ళి ఒక సిమెంటు బెంచీపైన కూలబడ్డాడు. తర్వాత అతనికేం చేయడానికి పాలుపోలేదు. గొంతెత్తి ఏడ్చుకొందామంటే, అది తగిన చోటు కాకపోగా! కోటికొద్దీ ఎవరినైనా తిట్టుకొందామంటే. ఎవరైనా విని వీడెవడో పిచ్చివాడని అపహాస్యం చేస్తారని జంకు! ఏ పరిచితునితో నైనా



తన గోడు చెప్పుకోండా మంటే, అవమానం! ఈ పరిస్థితిలో నారాయణ మధ్యాహ్నం పన్నెండుగంటలవరకూ ఆ సిమెంటు బెంచీపైనే పడుకొనివుండి, ఆ తర్వాత ఒక అద్భుతమైన ఊహ, అమూల్యమూ, అమోఘము, అద్వితీయమూ ఐన ఊహ ఒకటి స్ఫురించగా తటాలున లేచి కూచున్నాడు.

నారాయణకు చిన్నప్పటినుంచీ ఒక హాబీవుంది. అదేమంటే ఆకాశరామన్న ఉత్తరాలు వ్రాయడం! అలాంటి ఉత్తరాలు వ్రాయడంలో అతడు డిటెక్టివు నవల్లో దొంగల నాయకులవలె మహామేధావి. ఐతే ఇంతవరకూ అతడు సాధకంచేసిన ఈ విద్య వల్ల అతనికి అణుమాత్రమైనా లాభంకలిగింది కాదు. ఈనాటికి ఈ విద్య తనకు రామబాణంలా ఉపకరించగలదనుకొని నారాయణ జేబీలోనుంచీ కాగితమూ, కలమూ తీసుకొని తక్షణం జాబువ్రాయడానికి ఉపక్రమించాడు.

"శ్రీ రామనాథంగారికి

కేవలం-ఒక తెలిసినవాడు ఇది మంచి, ఇది చెడ్డ అని తెలియజెప్పక పోవడంవల్ల మీ బోటి అమాయకుడొకడు సర్వనాశనమై పోతుంటే, చూస్తూ ఊరుకోలేని స్వభావం నాది! అందుచేతనే నేనీ జాబువ్రాస్తున్నట్టు మీరు గుర్తించాలి.

ఇటీవల మీరు పల్లిపేడుకు వెళ్ళినట్టు తెలిసింది, వధువును చూచి రావడానికి. చూచివుంటారావేను! ఇంతటితో ఆ సంబంధాన్ని గురించి మరిచిపోండి. లేకపోతే మీరు యావజ్జీవం నామాట విననందుకు పశ్చాత్తాపపడవలసి వుంటుంది.

తల్లిని చూచి పిల్లను పెళ్లి చేసుకోవాలన్నారు పెద్దలు! ఆ తల్లి సంగతి మీకు తెలియదనుకుంటున్నాను. తెలిసివుంటే మీరా వూరు దరిదాపులకైనా పోయి వుండేరు. ఆమె నోరుంటే, దానికి లౌడ్ స్పీకరే సాటి! ఆమెను చూస్తే ఆ వూరిలోని ఆబాలగోపాలానికి గుండెల్లో జ్వరం! అంత గయ్యాళి!!

ఇక ఆమె కుమార్తెను గురించిన యథార్థాలను గనుక నేను చెప్పబోతే మీకు నా మాటలు నచ్చవని నాకు తెలుసు. కానీ వన్నెం చేయమంటారు! నేను వ్రాయడానికి గానీ, మీరు చదువుకోవడానికి గానీ తగిన విషయాలు కావవి!! ఇంతే నేను చెప్పగలను. తరవాత మీ ఇష్టం.

ఇట్లు

మీ శ్రేయోభిలాషి.

ఇంకో మాట: నేను వ్రాసిన విషయాలు ఆ ఇద్దరు తల్లీ కూతుళ్లకే గాక ఆ వూరిలోని యావన్మంది స్త్రీలకూ వర్తించగలవని మీరు గుర్తించినట్టయితే మరీమంచిది."

మరునాడు నారాయణ ఐదు రూపాయలు ఖర్చు పెట్టుకొని ముప్పై మైళ్ళ దూరంలో వున్న ఒక ఊరికి వెళ్లి తను వ్రాసిన జాబును పోస్టుచేసి తిరిగివచ్చాడు.


నెలరోజులు గడచినతర్వాత అతనికి పల్లిపేడునుంచీ ఒక జాబు వచ్చింది. అందులో తమ నిర్ణయాన్ని తెలపడానికింత ఆలస్యం

(56వ పేజీ చూడండి)

"ఇది నిజము...
... మీరు లక్స్ టాయిలెట్ సబ్బుతో
ఇంకా మనోహరముగానుండవచ్చును"
అని కృష్ణకుమారి
చెప్పుచున్నది



"లక్స్ టాయిలెట్ సబ్బు యొక్క మీగడవంటి నురుగు నా చర్మమునకు అద్భుతమైన మార్పును తెచ్చుటను నేను కనుగొనుచున్నాను. సువాసనతో గూడుకొన్నటువంటియు, శుద్ధమైనటువంటియు, తెల్లనైనటువంటియునైన ఈ టాయిలెట్ సబ్బును నేను ప్రతిదినము వాడుటచే అది నా చర్మమును సిల్కువలె మెత్తగాను, మనోహరముగాను నుంచుచున్నది."
అని కృష్ణకుమారి చెప్పుచున్నది.




లక్స
టాయిలెట్ సబ్బు
సినీమా తారలకు
సౌందర్యమునిచ్చు సబ్బు

LTS. 381-X30 TL

# ★ అప్రాప్త మనోహరి ★

(17-వ పేజీ తరువాయి)

జరిగినందుకు మన్నించవలసిందనీ, ఆ జాబు చేరిన తక్షణం బయలుదేరివస్తే కట్నం కానుకల విషయాలు మాట్లాడుకోవచ్చుననీ వ్రాసి వుంది. పారిందిరా పాచిక అనుకొని నారాయణ నేరుగా పరమానందం ఇంటికి వెళ్లి విజయగర్వంతో ఆ ఉత్తరాన్ని అతని చేతి కిచ్చాడు. పరమానందం చదువుకొని "అదృష్టవంతుడివి నారాయణా!" అన్నాడు.

"అదే. ఆమాటే నిన్ను చెప్పొద్దనేది పరమానందం! నేనేం ఆస్తిపాస్తుల్లేని బికారినా? అల్లరి చిల్లరివాళ్ళతో సావాసం చేసి జులాయిగా తిరిగే రౌడీనా? నాకంటే మించిన అల్లుడు వాళ్లకింకెవడు దొరుకుతాడయ్యా? పోనీలే, ఇప్పుడీ గొడవెందుకు గానీ, నువ్వు బయల్దేరు. ఇద్దరం వెళ్ళొద్దాం" అన్నాడు నారాయణ. పరమానందానికి కంటికన్నా మించిన పనేముంది గనక! నారాయణ పిలవడమే తడవుగా లేచి పంచెంమీద వేలాడుతున్న షర్టు వేసుకొని "మనం తొందరగా వెళ్ళాలి నారాయణా! లేకుంటే బస్సు తప్పిపోతుంది" అంటూ తనే ముందు నడిచాడు.

బస్సు దొరికింది. ప్రయాణం సాఫీగా జరిగిపోయింది. కృష్ణవేణి తండ్రి చుట్టాల కోసం ఎదురుచూస్తున్న వాడిలా వీధి అరుగుమీదే కన్పించాడు. వాళ్ళు కనపడగానే ఆయన లేచి నిలుచొని క్షేమం విచారిస్తూ లోపలికి తీసుకెళ్ళాడు. నారాయణ అప్పుడే ఇంచుమించు ఇంటల్లుడిహోదాతో ఆయన పలకరించినా పలక్కుండా ఈజీ చేర్ పైన కూచొన్నాడు. కృష్ణవేణి తల్లి కాఫీ తెచ్చి పరమానందానికిమాత్రం ఇచ్చి అతనితో ఏదో మాట్లాడి లోపలికి వెళ్ళిపోయింది. నారాయణ తనకు కూడా ఆమె కాఫీ తెచ్చి ఇస్తుందనుకొన్నాడు...... అరగంట గడిచిపోయింది గానీ ఆమె మళ్ళీ అక్కడికి రాలేదు. కాబోయే అల్లుడికి కాఫీ ఇవ్వడమే మరచిపోయిన ఈ అత్తగారిని పెళ్లైన తర్వాత ఎలా శిక్షిస్తే బాగుంటుందో నారాయణ ఆలోచింప సాగాడు.

రాత్రి ఎనిమిదిగంటలయింది. ఆ ఇంట్లో అందరూ నోరు తెరిస్తే ముత్యాలు రాలిపోయేటట్టు మౌనంగా ఎవరి పనులు వారు చేసుకొంటున్నారు. మాట్లాడ్డం తన డిగ్నిటీకి లోపమనుకొని నారాయణ ఆ ఈజీచేర్‌పైనే పడుకొని నిద్రపోయాడు. పరమానందం ఊరంతా తిరిగి ఎనిమిదిన్నరకు వచ్చి నారాయణను తట్టిలేపి "అప్పుడే నిద్రపోతున్నావేమయ్యా! ఈ వూళ్ళో ఈరాత్రి బ్రహ్మాండమైన డ్రామా జరగబోతుంది. అలా వెళ్ళి చూచివద్దాం రా" అన్నాడు. "అన్నం తినేసి వెళ్దాం లేవయ్యా" అందా మనుకున్నాడు నారాయణ. కానీ ఆమాట తానన్నట్లయితే ఇంతవరకూ తను బెట్టుగా నిలబెట్టుకుంటూ వచ్చిన ఠీవి కెక్కడ లోపం కలుగుతుందోనని నోరు మూసుకొని పరమానందాన్ని వెంబడించాడు.

గుడిసెల్లో దీపాలప్పటికే ఆరిపోయాయ్. పెంకుటిండ్లలోనూ, మిద్దెటిండ్లలోనూ మినుకుమినుకు మంటున్న దీపాలకాంతి గవాక్షాలగుండా వీధిలో పడుతున్నది. గ్రామచావడిముందు మాత్రం ఇరవైముప్పై మంది రైతులు కూచొని లోకాభిరామాయణం మాట్లాడుకొంటున్నారు. వాళ్లలో కొందరు నారాయణను చూడగానే "రండి రండి. అహాఁ అక్కడ గాదు, ఇక్కడ కూచోండి" అని అతణ్ణి అందరికీ మధ్యగా చాపమీద కూచోబెట్టుకొన్నారు. అంత ఆప్యాయంగా పిలిచి దగ్గర కూచోబెట్టుకొన్న ఆ పెద్దమనుషులు తనతో ఏమైనా మాట్లాడదలచుకొన్నారేమో ననుకొన్నాడు నారాయణ. కానీ వాళ్లెవరూ మాట్లాడలా. తనను జిరాఫీ మృగంగానో, జపెల బర్రెగానో భావించి, తదేక దృష్టితో చూస్తూ శిలావిగ్రహాల్లా కూచుండిపోయారు.

ఉండి ఉండి నారాయణ "ఈ రాత్రి మీ ఊర్లో నాటకమటగా" అన్నాడు. పదిమందీ ఏకకంఠంతో "అవునండీ, అవును" అన్నారు. "స్టేజీ ఎక్కడండీ?" అని ప్రశ్నించాడు నారాయణ. "ఇక్కడే నండీ, ఇక్కడే" నన్నారు వాళ్ళు! ఈ సమాధానానికి నారాయణ ఆశ్చర్యపడి "ఐతే వేషగాళ్లెక్కడండీ?" అన్నాడు. "ఈరోజు జరగబోయే నాటకంలో మీరే నండీ కథానాయకులు" అని బదులు చెప్పాడొక కోరమీసాల రైతు యువకుడు. "నేనా, నేనా!" అని దిగ్భ్రమచెంది, ఒకవేళ అతడు తనతో సరసాలాడుతున్నాడేమో ననుకొని నారాయణ "ఐతే ఈనాటకానికి సూత్రధారు లెవరండీ?" అని అడిగాడు. ఆ యువకుడు "అదిగో, ఆయనే సూత్రధారి" అని దూరంగా నిలబడి చుట్ట త్రాగుతున్న పరమానందాన్ని చూపించాడు.

నారాయణకు దిక్కులు తోచలేదు. ఎందుకో గానీ, అక్కడ కూచోడానికి మనస్కరించక అతడు "వస్తానండీ" అని పైకి లేచాడు. "అదేమిటండీ? మీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలని మేమింతవరం ఇక్కడ కూచొని వుంటే మీరు వెళ్లిపోవడం భావ్యమా? కూచోండి కూచోండి" అంటూ ఒక పెద్దమనిషి అతని చేతిని పట్టుకొని బలవంతంగా కూచోబెట్టాడు. "నాకవతల బోలెడంత పనుంది. మీ మాటలు కాస్త త్వరగా ముగించండి" అన్నాడు నారాయణ. "ఎంతసేపండీ! ఒకటి రెండుమాటలు" అని ముసలాయన ఒక చిటికనశ్యం ఎగబీల్చి మెల్లగా పీఠిక ప్రారంభించాడు.

"నారాయణగారూ! మీరు పట్నంలో కాపురం చేస్తున్నవాళ్లు. మేము పల్లెటూరి వాళ్లం. మీరు మాకంటే తెలిసినవాళ్ళు. మేము పట్టి బుద్ధిహీనులం. అంతే కాదు. కేవలం, ఒక తెలిసినవాడు ఇది మంచి, ఇది చెడ్డ అని తెలియ చెప్పకపోవడంవల్ల సర్వనాశనమైపోబోయే అమాయకుల్ని చూస్తూ ఊరుకోలేని స్వభావం మీది! అలాటి అమాయకుల్ని ఇక్కడికి రప్పించి సర్వనాశనం చేసే ఉద్యోగం మాది."

నారాయణకు గుండె టక్కుమని ఒక్కసారిగా ఆగిపోబోయి మళ్లీ తీవ్రంగా కొట్టుకోసాగింది. వెలవెలపోతున్న ముఖాన్ని అతడు కిందికి వంచుకొని "అబ్బే, మీతో ఆ మాటలన్న దెవరండీ?" అన్నాడు.

"ఎవరో ఐతే మీతో మాట్లాడవలసిన అవసరం మాకే ముందండీ?" అన్నాడు దూరంగా కూచొని వున్న కోరమీసాల వ్యక్తి!

మొదటి పెద్దమనిషి మళ్లీ తన కథనాన్ని ప్రారంభించాడు. "మీరు టాలాటోలీ మనుషులు కారని నాకు తెలుసు. ఏ మాట చెప్పినా మీరు బాగా ఆలోచించుకొని, చెప్పబోయే మాట సత్యమని మీకు తోచిన తరువాతనే చెబుతారని మా నమ్మకం! ఈ వూళ్లోని ఆడవాళ్లపైన మీరీమధ్య కొన్ని అభిప్రాయాల్ని వెలిబుచ్చారు. అవి మాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించాయ్. వాటిని మేము నమ్మలేకపోతున్నాం, అవివేకులం గనక! మీరు మేధావులు కాబట్టి మీ మాటలు యథార్థాలని ఇప్పుడే నిరూపించుకోగలరని మా విశ్వాసం. ఇక్కడున్న వాళ్లలో ఒక నలుగు రైదుగురు తప్ప మిగతా వాళ్లందరూ పెళ్లై, పెళ్లాలతో

కాపురం చేస్తున్నవాళ్లు. ఐనా వాళ్ల కింత వరకూ వాళ్ల భార్యలందరూ గయ్యాళిగంప లన్న విషయం తోచనేలేదు. ఇక్కడున్న వాళ్లల్లో ఏ ఒక్క మగాడు గానీ, తన ఇంటావిడ ప్రవర్తనలో ఫలానా లోప ముందని తెలుసుకోలేక పోతున్నాడు. చూచారా, మేమందరమూ ఎలాటి అజ్ఞానాంధకారంలో అల్లాడిపోతున్నామో! మాకు వెలుగు చూపించవలసిన జ్ఞానభాస్కరులు మీరు."

శరీరంమీద తేళ్ళు, జెర్రులు ప్రాకుతున్నట్టనిపించింది నారాయణకు! అతడు గడగడ వడకిపోయాడు.

అంతవరకూ ఒక మూల కూచొనివుండిన ముసలాయన ఒకడు లేచి నారాయణ దగ్గరగా వచ్చి "ఎందుకయ్యా అలా గుక్కిళ్లు మింగుతావ్! మాకు కావలిసింది ఒకే ఒక మాట. ఈ ఉత్తరం నువ్వు వ్రాసిందా కాదా?" అంటూ పైగుడ్డలో భద్రంగా మూటగట్టుకొనివుంచిన జాబును బయటికి తీసి అతనికి చూపించాడు.

నారాయణకు నిలువెల్ల చెమటబట్టి చొక్కా, పంచ తడిసిపోయాయ్. ఆ చీకట్లో తన చుట్టూ కూచొనివున్న వాళ్లందరూ అతని కళ్లకు భూతాల్లా కన్పించారు. అభూతాల్ని ఇక మాటల్లో ఏమరించా లనుకోడం వృధా ప్రయాస అనుకొని నారాయణ ఉన్నట్టుండి ఆ ముసలాయన కాళ్లను రెంటిని పట్టుకొని "నన్ను మన్నించండి బాబూ! బుద్ధి గడ్డిమేసి ఈ పనిచేశాను. ఇకమీదట నే నిలాంటి పనులు చేయను" అన్నాడు. అనడమేమిటి, ఏడ్చాడు!

కాళ్లమీదికి దిగిన నారాయణపైన అక్కడున్న వృద్ధులకందరికీ జాలి కలిగింది. "నీదీ ఒక బ్రతుకేనటయ్యా! ఇకనైనా బుద్ధి తెచ్చుకొని బ్రతుకు" అని వాళ్ళు ఇండ్లకు వెళ్లిపోయారు. కానీ అక్కడున్న యువకులకు మాత్రం నారాయణను ఇంకా కొంచెం ఏడిపిస్తే బాగుండు ననిపించింది. ఈసారి కోరమీసాల యువకుడు ముందుకు వచ్చి "అప్పుడే నిన్ను విడిచిపెడ్తా మనుకున్నావేమిటి? ముందుంది నీకు ముసళ్ల పండగ! పద లోపలికి. రాత్రంతా ఈ కొట్టులో వుండు. తెల్లవారినాక నీకు తగిన శాస్తేమిటో ఆలోచిస్తాం" అంటూ నారాయణను గ్రామచావడిలోని ఒక గదిలోనికి తోసి తలుపు వేసుకోబోయాడు. ఇంతలో "ఉండండి. నే నాయనతో ఒక మాట చెప్పాల్సి" అంటూ ఒక మనిషి పరుగెత్తుకుంటూ వచ్చాడు. నారాయణ ఒకసారి తలపైకెత్తి ఆగంతకుణ్ణి చూచి, అపమానాగ్ని తనను నిట్టనిలువునా దహించి వేయగా ఇక నిలువలేక, నిలుచున్న చోటనే కూలబడ్డాడు. వచ్చినవాడు రామనాథం!

రామనాథం గదిలోపలికి వచ్చి, "మిస్టర్ నారాయణా! మీరు వ్రాసినజాబుకుబదులు వ్రాయనందుకు మన్నించాలి. అక్షరాల్ని పోల్చి ఆజాబు మీరు వ్రాసిందేనని చెప్పిన వాడు పరమానందం. నాపట్ల ఎంతో దయవుంచి మీరు నాకు చేసిన మేలుకు నేను కలకాలం కృతజ్ఞుడినై వుంటాను. ఇక పది రోజుల్లో నా పెళ్లి జరగబోతుంది. అప్పుడు మీ రాకను ప్రీతితో ఎదురుచూస్తాను" అని బయటికి వెళ్లిపోయాడు. తలుపు మూయబడి తాళం వేయబడింది.

ఆరాత్రి నారాయణ తననీ స్థితికి తెచ్చిన పరమానందాన్ని గానీ, రామనాథాన్ని గానీ తిట్టుకోలేదు. ఆ గ్రామచావడిని ఒక కోటలా దుర్భేద్యంగా కట్టిన వాళ్ళను లోలోపలనే తిట్టుకున్నాడు!

తెల్లవారింది. తెలవారినట్టు తలుపుతీసిన తరువాత నారాయణకు తెలిసింది. ఇద్దరు యువకులు లోపలికి వచ్చి నారాయణ చేతిపైన పెన్సిలుతో ఏదో వ్రాశారు. ఒక దొమ్మరముసలిది వచ్చి ఆ గీతలపైన పచ్చ పొడిచింది. "ఇక పో" అన్నాడా యువకుల్లో ఒకడు. నారాయణ చావు దప్పి కన్ను లొట్టపోయిన వాడిలా ఒక్క పరుగుతో ఆ వూరు దాటుకొని చేతిపైన ఏమి వ్రాశారోనని చూచుకొన్నాడు. మూడే మూడక్షరాలు కలిగిన "వెధవ" అనే మచ్చు కైన పదం కనిపించిం దతనికి! ★

## ★ [illegible] ? ★

(25-వ పేజీ తరువాయి)

కున్నా నీ ప్రత్యక్షరూపం యివాళ కాని చూడలేదు. శెలవు బాబా!'

ఆంజనేయులు చరచరా వెళ్లిపోయాడు.

ఇలాంటప్పుడు మాట్లాడితే ఏం జరుగుతుందో సుబ్బమ్మగారికి మున్పైన ఏళ్ళ అనుభవముంది. అంతవరకూ అంతా వింటూ అణచుకున్న దుఃఖం అన్నయ్య వెళ్ళిపోగానే ఆడప్రాణం అవడంచేత ఆపుకోలేకపోయింది. ఆస్వరం విని రామయ్యపంతులు యిటు తిరిగేరు.

'ఏం? అన్నగారికి అవమానం జరిగేసరికి అమ్మగారికి అలకొచ్చిందేమిటి? నువ్వా ఆయన వెనక ముష్టి చిప్పపట్టుకుని వెళ్లలేక పోయావ్ సరిపోను? మూర్ఖులు! తలకు తగని పరుగులు! 'తాదూర సందు లేదు, మెడకో డోలని' తనకి పూటకి తిండానా లేకపోయినా, తన కూతురికి ఘరానా సంబంధాలు కావాలి. ఇదుగో సుబ్బమ్మ! కినీదే చెప్పడం. ఇక ముందు యింట్లో ఆ గోచీపాతరాయుడి పేరెత్తావంటే నీకూ నాకూ పేచీ తప్పదు. జాగ్రత్త! అయినా..!'

మాటపూర్తవకుండానే ఆయింటిముందు ఒక బండీ ఆగింది. అందులోంచి చేతిలో పాప ఉన్న ఒక యువతీ, గూడ కట్టుతో ఉన్న ఓ పెద్దమనిషీ దిగేరు. సుబ్బమ్మగారు యింట్లోకి వెళ్ళిపోయింది. ఆ పెద్దమనిషి దిగుతూనే 'మీరు దానా రామయ్యా?' అని అడిగాడు.

'అవును. ఎవరండీ మీరు?' అన్నాడు రామయ్యపంతులు. ఆ వచ్చినతను యీమాటకి జవాబు చెప్పకుండా బండి వాడికి డబ్బిచ్చి - ఆ అమ్మాయి చేతిలో పాపనందుకుని

'మోగసా! సిగ్గుపడబోకుమీ, నాయనా పెద్దలు. వందనం కుడు' అన్నాడు.

ఆ అమ్మాయి కొంచం సంకోచిస్తూ రామయ్యపంతులు కాళ్ళమీదకు వంగబోగా 'అదేమిటి? ఎవరు మీరు? నాకు దండం పెట్టడ మేమిటి?' అన్నాడాయన ఆశ్చర్యంగా.

'కాంతం చెబుతాను. ముందు వంతనం సెయ్యనియ్యండి'

మోహిని ఆయన పాదములు కళ్ళ కద్దుకుంది.

'మూడు మీ పాప. అంతా అంబురి మామ. నిండా మీస్వరూపం' ఈసారి రామయ్య పంతులికి నిజంగా ఒళ్ళు మండింది.

'అదేమిటి? ఈ పిల్లాడు నా స్వరూపమేమిటి? ఏమిటీ మాటలు ఎవరు మీరు?' ?

అయ్యరు కూతురి వైపు తమాషాగా చూసి 'నువ్వ సొల్లు మోగసా' అన్నాడు.

కూతురు ఒక్కసారి తెచ్చుకున్న కోపంతో ఒళ్ళంతా విరుచుకుని.

'ఫో అప్పా! నీకు నిండా వినోదం! నాన్ సొల్లను. నువ్వదా సొల్లుమా!

'ఎన్నా మోగసా యిది? శీగరం. నువ్వదా సొల్లు'

రామయ్యపంతులుగారికి [illegible] [illegible]ంది.

'మీసొల్లులు వినలేక నాచెవులు చిల్లులు పడిపోతున్నాయి మహాప్రభో! ఇదెక్కడి అరవసంతొచ్చి పడిందిరా దేముడా!'

ఆ పరితులు పళ్లు కొరుక్కున్నా యీ అయ్యరు కొరుకు పడలేదు.